వలంటీర్లే రథ సారథులు



బూర్జ: మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- వలంటీర్ల సత్కార కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బూర్జ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి స్పీకర్ హాజరయ్యారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో గల 30 గ్రామ పంచాయతీలకు చెదిన 238 మంది వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడంలో వలంటీర్లు గురుతర బాధ్యత పోషిస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా వలంటీర్ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. గ్రామ, వార్డు వలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలిచి ప్రజల మన్నలు పొందాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవింద రావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.వి.అంబేడ్కర్, వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తి నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణ మూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ ఏగు అనురాధ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్‌లు జగనన్న సైనికులు

కొత్తూరు: గ్రామ వలంటీర్‌లు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సైనికులని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీడీఓ త్రివికమరావు అధ్యక్షతన బుధవారం గ్రామ వలంటీర్‌ల వంద కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్‌లను ఎమ్మెల్యే సత్కరించారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సీఎం జగన్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమల్లో గ్రామ వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వలంటీర్లు అంకితభావంతో పనిచేయడం వల్లే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందుతున్నాయన్నారు. కరోనా వంటి కష్టకాలంలో గ్రామ వలంటీర్‌లు తమ ప్రాణాలను ఫణంగా సేవలు అందించారన్నారు. పాతపట్నం నియోజవర్గ అభివృద్ధికి సీఎం జగన్ సుమారు రూ.3 వేలు కోట్లు ఖర్చు చేశారన్నారు. పేద ప్రజల సంక్షేమ కోసం ప్రతి నిత్యం పనిచేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో మరోసారి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు, పారాపురం సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఏఎంసీ చైర్మన్ సారిపల్లి నిరుష, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ వలంటీర్‌ల మండల కన్వీనర్ గండివల ఆనందరావు, పార్టీ మండల కార్యదర్శి పంకజదాస్, వనము లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పీఈఎస్ పట్నాయక్

హిరమండలం: ప్రతీ విద్యార్థి ఇష్టపడి చదివాలని ఎంఈఓ కె.రాంబాబు, హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పట్నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ డేకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకంటూ ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా కృషిచేయాలన్నారు. జీవితంలో మంచిస్థాయిలో స్థిరపడాలంటే ఇక్కడినుంచే ఉన్నతంగా ఆలోచించి, పునాదులు వేసుకోవాలన్నారు. అనంతరం పలు పోటీల్లో విజేతులుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పేరెంట్స్ కమిటీ చైర్మన్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిర్ధారణ జరిగితే చర్యలు తీసుకుంటాం

- ఆర్జేడీ జ్యోతికుమారి



విచారణ నిర్వహిస్తున్న ఆర్జేడీ జ్యోతికుమారి

ఆమదాలవలస: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరి బాలికలపై ఇటీవల ఓ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఆరోపణపై విద్యాశాఖ ఆర్జేడీ ఎం.జ్యోతికుమారి బుధవారం స్కూల్‌కు వచ్చి డీఈఓ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో మాట్లాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు వివరాలు, ఎంఈఓ విచారణ నివేదికలను పరిశీలించారు. 1200 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత స్థాయిల్లో ఇద్దరు ప్రిన్సిపాళ్లు వేర్వేరుగా పర్యవేక్షిస్తే ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడవచ్చని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు భవిష్యత్‌లో ఏ ప్రైవేట్ పాఠశాలలోనూ విధులు చేపట్టకుండా సర్వీస్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు కాండాక్ట్ గురించి తెలియజేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్జేడీ మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో నెలకొన్న సంఘటనపై డీఈఓ, డిప్యూటీ ఈఓల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఈఓ జి.రాజేంద్రప్రసాద్, ఎంఈఓ-2 టి.గంగరాజు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



సరుబుజ్జిలి: మూలసవలాపురం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

సరుబుజ్జిలి: మండలంలోని షళంత్రి, సింధువాడ, మూలసవలాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జె.రమేష్‌బాబు బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి విషయాలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న సదుపాయలు కల్పించే దిశగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఆర్ఐ బాబూరావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి సౌకర్యాలు ఉండాలి

మెళియాపుట్టి: ఎన్నికల నాటికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని మెళియాపుట్టి తహసీల్దార్ సరోజిని అన్నారు. గొప్పిలి, మర్రిపాడు- కె, కరజాడ, చినహంస, కొళిగాం, గోకర్ణపురం పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు అవస్థలు పడకుండా ఏర్పాట్లు చేయాలని వీఆర్వోలు, బీఎల్వోలకు సూచించారు. పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సస్య రక్షణతో అధిక దిగుబడి

సారవకోట: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అనేక రకాల సేవలందిస్తున్నట్లు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలోని వడ్డినవలసలో రైతు ఇప్పిలి రామ్మోహన రావు ఆధ్వర్యంలో రైతులకు నువ్వు పంటలో సస్య రక్షణపై బుధవారం అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, రైతులకు ఇస్తున్న శిక్షణలకు గూర్చి వివరించారు. రైతులకు పసుపు, అల్లం, వశిష్ట గంగ, గోదావరి గంగ వంటి హైబ్రీడ్ రకం కొబ్బరి మొక్కలు, పుట్టగొడుగుల తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్త, నరసన్నపేట వ్యవసాయశాఖ ఏడీ రవీంద్ర భారతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జేడీ కిశోర్

పాతపట్నం: పాడి పశువుల పెంపకంలో నూతనంగా వస్తున్న యాజమాన్య పద్ధతులను కచ్చితంగా పాడి రైతులు పాటించాలని పశు సంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు డాక్టర్ మంగిపూడి కిశోర్ అన్నారు. రొమదలలో పశుసంవర్ధకశాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పాడి రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశు వైద్యుల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ పాల దిగుబడి గణనీయంగా పెంచుకోవాలన్నారు. పశువుల్లో కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు వేస్తున్న వ్యాధి నిరోధక టీకాల పట్ల, పశు సంవర్ధక శాఖ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పాతపట్నం పశుసంవర్ధకశాఖ ఏడీ కార్యాలయంలో పాతపట్నం, మెళియాపుట్టి మండలాల రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న పశువైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. టెక్కలి డివిజన్, కోటబొమ్మాళి, పాతపట్నం ఉపసంచాలకులు వి.జయరాజు, మంద లోకనాథం, మంచు కరుణాకరరావు, పశువైద్యులు బొమ్మాన శ్రీవాణి, కె.మౌనిక, పారశెల్లి అనిల్‌కుమార్, సర్పంచ్ ఎం.అప్పలనాయుడు, ఎంపీటీసీ ఎస్.అర్జునరావు, మాజీ సర్పంచ్ ఎస్.తిరుపతిరావు, రొమదల, రొంపివలస గ్రామాలకు చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

9న లోక్ అదాలత్



నరసన్నపేట: మాట్లాడుతున్న జడ్జి హరిప్రియ

నరసన్నపేట: కోర్టుల్లో నమోదైన, విచారణలో ఉన్న కేసులు పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌లు మంచి అవకాశమని కక్షిదారులు వినియోగించుకోవాలని నరసన్నపేట సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంఘం అధ్యక్షురాలు సి.హరిప్రియ అన్నారు. మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై స్థానిక కోర్టు ఆవరణలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పొందూరు: స్థానిక కోర్టు ఆవరణలో వచ్చే నెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జస్టిస్ బి.జ్యోత్స్న తెలిపారు. స్థానిక కోర్టులో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడా రు. రాజీకీ అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్ కేసుల కు సంబంధించి ఇరువర్గాలు వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజ నాలను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు.

ఆమదాలవలస: మార్చి 9న జాతీయ లోక్ అదాలత్‌ను స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో నిర్వహించనున్న ట్లు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి తెలిపారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. కేసుల పరిష్కారానికి సంబంధించి అంశాలపై చర్చించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మీబాయి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



శ్రేయ మిశ్రోను సత్కరిస్తున్న దృశ్యం

పాతపట్నం: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి అన్నారు. స్థానిక కోర్టు కూడలి సమీపంలో ఉన్న మహేంద్ర జూనియర్ కళాశాలలో కళింగ వైశ్య సహస్ర కోలాటం సభ్యులకు ఆత్మీయ అభినందన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వైద్య, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రేయ మిశ్రా చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం శ్రేయ మిశ్రోను, భూదేవిని కళాశాల డైరెక్టర్ ఎస్.మధుబాబు, ప్రిన్సిపాల్ ఎం.అంజనేయులు, కోలాటం సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.రమణ, రాజశేఖర్, రమణ ప్రసాద్, భాగ్యలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధురమైనది మాతృభాష



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీ పురంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



సారవకోట: అఆ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



పాతపట్నం: గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం వైకుంఠరావు

పాతపట్నం: దువ్వారివీధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎస్.వైకుంఠరావు మాట్లాడుతూ మాతృభాష అమ్మలాంటిదని.. ఎన్ని భాషలొచ్చినా మాతృభాషకు ఉన్న ప్రాధాన్యత తగ్గదన్నారు. తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు హెచ్ఎం పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అఆ ఆకారంలో విద్యార్థులు

సారవకోట: మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల విద్యార్థులు బుధవారం అఆ ఆకారంలో కూర్చున్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ ఆధ్వర్యంలో తెలుగు భాష అక్షరమాలలోని అఆ ఆకారంలో కూర్చున్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మెళియాపుట్టి: ఉన్నత విద్యల్లో రాణించాలంటే పదో తరగతి తొలిమెట్టని పాతపట్నానికి చెందిన రామరాజు చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత పారిశెల్లి రామరాజు, సర్పంచ్ బైపోతు ఉదయ్‌కుమార్ అన్నారు. పెద్దలక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. తెలుగు పండిట్ శ్రీనివాసరావు, పారిశెల్లి రామరాజులను సత్కరించారు. ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేట్ తరగతులు నిర్వహించి, పరీక్షలకు ఉపయోగపడే సామగ్రి అందజేశారు. ఎంఈఓ పద్మనాభరావు, హెచ్ఎం అంగూరు వెంకటరమణ, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, శ్రీహరి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గిరిజన విద్యార్థి మృతి



నందిని (ఫైల్)

మెళియాపుట్టి: మండలంలోని భరణికోట గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని సి.హెచ్.నందిని అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం తెలిపిన వివరాల మేరకు.. నందినిని ఫిబ్రవరి 10వ తేదీన అనారోగ్యంతో పాఠశాల నుంచి తన మామయ్య ఇంటికి భరణికోట కాటంవీధికి తీసుకెళ్లారు. పలాసలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించి మరలా ఇంటికి తీసుకువచ్చారు. ఇంటివద్దనే ఉంటూ చక్కగా ఆడుకునేదని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం వేకువజామున ఒక్కసారిగా వాంతులు అయ్యాయని, కొద్దిసేపటికే మృతి చెందినట్లు చెప్పారు. కొన్నేళ్ల క్రితమే నందిని తల్లిదండ్రులు దాశరధి, ఎరకమ్మ మృతి చెందారు. మావయ్య వెంకటరావు వద్ద ఉంటూ నందిని చదువుకుంటుంది. విద్యార్థిని మృతిపై ఐటీడీఏ యంత్రాంగం స్పందించింది.

మందస ఏటీడబ్ల్యూ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం సాయంత్రం విచారణ చేపట్టారు. వివరాలు సేకరించి పైఅధికారులకు నివేదిక అందిస్తామన్నారు. కరజాడ వైద్య సిబ్బంది సైతం గ్రామానికి చేరుకుని వివరాలను సేకరించారు.

క్లుప్తంగా

23న నీలమణిదుర్గ ఆలయ హుండీ లెక్కింపు

పాతపట్నం: స్థానిక నీలమణిదుర్గ ఆలయంలోని హుండీ కానుకలను ఈ నెల 23వ తేదీ ఉదయం పది గంటల నుంచి లెక్కించనున్నారు. ఈ మేరకు ఆలయ ఈఓ టి.వాసుదేవరావు, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు బుధవారం తెలిపారు. వేంకటేశ్వర ఆలయ హుండీని మధ్యాహ్నం మూడు గంటల నుంచి లెక్కిస్తామన్నారు. ఈ లెక్కింపులో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొనాలని ఈఓ కోరారు.

48 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హిరమండలం: కొండూర ముటా పరిధి గిరిశిఖర గిరిజన గ్రామం జొన్నోడ గూడలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 48 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి ఫారుక్ హేస్సేన్ తెలిపారు. హెచ్‌వీ రోజా రమణి, వైద్య సిబ్బంది సేవలందించారు.

పోస్టల్ సేవలపై అవగాహన



పోస్టల్ సేవలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బూర్జ: పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం పోస్టల్ డిపార్టమెంట్ ఇన్‌స్పెక్టర్ బి.షన్ముఖరావు అన్నారు. అన్నంపేట పోస్టల్ కార్యాలయంలో పోస్టాఫీస్ ద్వారా అందజేస్తున్న వివిధ రకాల సేవలపై బుధవారం అవగాహన కల్పించారు. పోస్టాఫీస్‌లో సేవింగ్స్ స్కీమ్‌ల రకాలు, ప్రయోజనాలు, ఎలా పెట్టుబడి పెట్టాలనే అంశాలను వివరించారు. అసిస్టెంట్ పోస్టు మాస్టర్ ఎ.సునీత, ఎ.మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో విద్యార్థి ప్రతిభ



ఉదయ్‌కు బహుమతి అందజేస్తున్న డీఈఓ

హిరమండలం: భౌతిక శాస్త్రంపై జిల్లా స్థాయి ప్రతిభ పోటీ పరీక్షల్లో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి గొల్లంగి ఉదయ్‌కుమార్ తృతీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం టి.కేశవరావు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థికి ఎంఈఓ కె.రాంబాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుధవారం అభినందించారు. జిల్లా భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కేంద్రంలో ఈ పోటీలు జరిగాయని హెచ్ఎం అన్నారు. డీఈఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఈఓ విజయకుమారి మంగళవారం బహుమతి, మెమెంటో, ప్రశంసాపత్రంతోపాటు రూ.4 వేల నగదును అందించారన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



ఆలయంలో ప్రతిష్ఠించిన విగ్రహాలు

సారవకోట: మండల కేంద్రంలోని శివరామపాత్రుని కోనేరు గట్టుపై నిర్మించిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రారంభ మహోత్సవాలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా యంత్ర, ఆలయ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

ఆమదాలవలస: రైళ్లల్లో అక్రమ రవాణాపై నిఘా పెంచి, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని జీఆర్పీ లైన్స్ సీఐ కె.వెంకటరావు అన్నారు. శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో గల జీఆర్పీ పోలీసు సిబ్బందితో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గంజాయి, డ్రగ్స్, ఇతర నిషేధిత మత్తుపదార్థాలు, మద్యం, నగదు అక్రమంగా రైళ్లల్లో రవాణా జరగకుండా నిత్యం పర్యవేక్షించాలన్నారు. జీఆర్పీ పలాస ఎస్ఐ ఎస్.కె.షరీఫ్, హెచ్‌సీ చక్రధరరావు పాల్గొన్నారు.

చురుగ్గా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించామని తహసీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ అన్నారు. తురకపేట, దబ్బపాడు, సుమంతాపురం, మిరియాపల్లి, బొత్తాడసింగి తదితర గ్రామాల్లో జగనన్న లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. వీరికి ఇచ్చిన స్థలాలను ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఐ గవరయ్య, వీఆర్వోల జోగినాయుడు, పంచాయతీ కార్యదర్శి తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు సత్కారం

ఆమదాలవలస రూరల్: స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం ఉదయం 10.30 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 19 గ్రామ సచివాలయాల పరిధిలో గల 244 మంది గ్రామ వలంటీర్లకు సేవా పురస్కారాలను స్పీకర్ తమ్మినేని సీతారాం అందజేస్తారన్నారు.

నరసన్నపేటలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వలంటీర్లకు సత్కార కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. నరసన్నపేట మినహా మిగిలిన 33 పంచాయతీలకు చెందిన వలంటీర్లు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ప్రధాన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొనాలని కోరారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

బూర్జ: పాలవలస జెడ్పీ హైస్కూల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మన్యం జిల్లా పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేస్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలి, పైఅంతస్తులో చిక్కుకున్నవారిని ఎలా రక్షించాలి అనే దానిపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ల్యాండ్ లైన్ నంబర్ 08941260111కు, టోల్ ఫ్రీ నంబర్ 101కు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, హెచ్ఎం సి.హెచ్.ప్రతాప్‌రుద్రరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పొందూరు: మండలంలోని కింతలి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు బుధవారం తెలిపారు. కింతలి, కనిమెట్ట, తోలాపి, ధర్మపురం, దళ్లవలస, పిల్లవలస, పెనుబర్తి, అచ్చిపోలవలస, మోదలవలస, బొడ్డేపల్లి పంచాయతీల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందన్నారు.

పరామర్శ..



లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని పారాపురం ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ సోదరి దాలమ్మ ఇటీవల మృతి చెందారు. లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ కుంచాల రత్నాలు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పంకజదాస్, కార్యదర్శి మఠం పూర్ణ, పాపారావు, వెంకటరావు ఉన్నారు.

21 మద్యం సీసాల స్వాధీనం

కొత్తూరు: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద బుధవారం తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ తెలిపారు. మండలంలోని వసప గ్రామానికి చెందిన తూలుగు చిరంజీవి 21 మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. మద్యం సీసాలను సీజ్ చేసి, చిరంజీవిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చెప్పారు.